Universal
UNIVERSAL LEAF TOBACCO COMPANY, INC.

**యూనివర్సల్ వారి యొక్క విధానము ప్రకారం, యూనివర్సల్ మరియు దాని అనుబంధ సంస్థలకు, మరియు వారి యొక్క అధికారులు, సంచాలకులు, ఉద్యోగులు మరియు ఏజెంట్లు  ఎవరైనా సరే తెలిసీ నకిలీ పొగాకు ఉత్పత్తులను తయారుచేసే, సరఫరా చేసే లేదా విక్రయించే సంస్థ లేదా వ్యక్తులకు పొగాకు సరఫరా చేయబోరు. ఎవరైనా సరే ఈ విధానాన్ని ఉల్లంఘించినా, లేదా తెలిసీ అనుమతించినా, ఈ విధానాన్ని అనుమతించిన వ్యక్తుల చర్యలను సహించిన లేదా క్షమించియున్నా, తీవ్రమైన క్రమశిక్షణా చర్యలకు గురికాబడతాడు.**

వినియోగదారులకోసం తయారౌతున్న పొగాకు నకిలీ ఉత్పత్తులు, ప్రత్యేకంగా నకిలీ సిగరెట్ల తయారీ, సరఫరా, మరియు విక్రయాలకు సంబంధించి ప్రజలలో మరియు పరిశ్రమయొక్క అప్రమత్తత పెరుగుతోంది. "పొగాకు నకిలీ ఉత్పత్తులు" అంటే వేరొక వ్యక్తి లేదా కంపెనీయొక్క ట్రేడ్ మార్క్ లేదా డిజైన్ కలిగి ఉండీ, వినియోగదారులను ఫలానా కంపెనీ ద్వారా తయారైన ఉత్పత్తులుగా, నాణ్యత కలిగినవిగా భ్రమింపచేస్తూ విక్రయింపబడే పొగాకు ఉత్పత్తులు.

వివిధ సివిల్ మరియు క్రిమినల్ చట్టాల ప్రకారం తెలిసికూడా ఈ నకిలీ ఉత్పత్తులకు సహకరించడం లేదా ఈ ఉత్పత్తుల తయారీలో లేదా సరఫరాలో పాల్గొనడం చట్టవ్యతిరేకం.  ఇలా, ఒక పొగాకు డీలర్ గా, యూనివర్సల్ పొగాకు వినియోగదారుల ఉత్పత్తులను విక్రయించకపోయినా, మా వ్యాపారంలో కీలక భాగస్థులకు మేము పొగాకు అందించడంపైనే మా ప్రాధాన్యత, ఈ ఉత్పత్తులు నకిలీకి గురికావడం మరియు వ్యవస్థీకృతమైన పొగాకు కంపెనీల ఉత్పత్తుల బ్రాండ్లు ఈ నకిలీ వ్యాపారానికి ముఖ్య లక్ష్యాలు కావడం మమ్మల్ని తీవ్రంగా బాధిస్తుంది.

మా యొక్క ఈ నకిలీ నిరోధక విధానానికి మద్దతుగా, మా కస్టమర్లు ఈ నకిలీ వ్యాపారంలో పాల్గొనడం లేదనీ మరియు మా ఏజెంట్లు తెలిసీ ఈ నకిలీ వ్యాపారానికి మద్దతు పలకడం లేదనీ తెలుసుకోవడానికి యూనివర్సల్ ఒక ప్రక్రియను ఏర్పాటుచేసింది. ఇందులో భాగంగా యూనివర్సల్ కస్టమర్/ఏజెంట్ పరిశీలనలలో భాగంగా తనిఖీలను నిర్వహించడంతో పాటు, నిర్ణీత సమయావధిలో పాటింపు సమీక్షలు, మరియు మీడియా, ప్రభుత్వ పరిచయాలు, ఉద్యోగులు మరియు వినియోగదారుల సమాచారం ద్వారా ఏదైనా ప్రాంతంలో నకిలీలకు సంబంధించిన ప్రత్యేక సమాచారం ఉంటే అక్కడ నియంత్రణలను జరపడం ఉంటుంది.  మా వినియోగదారులు మరియు ఏజెంట్లు అంతా

ప్రస్తుతం మరియు భవిష్యత్తులో ఈ విధానానికి సంబంధించిన అంశాలను పాటించడం మరియు ఏ ప్రాంతంలోనైనా నకిలీ ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం ఉంటే దానిని మా దృష్టికి తేవడానికి ప్రోత్సహించబడతారు.

యూనివర్సల్ ఒక సమర్ధవంతమైన నకిలీ నిరోధక విధానాన్ని కలిగి ఉండడానికి అంకితభావంతో ఉంది. యూనివర్సల్ కుటుంబంలో సభ్యులుగా ప్రతీ ఒక్కరూ ఈ విధానం తాము చేస్తున్న ప్రతీ ఒక కార్యకలాపానికీ, చర్యలకూ, లేదా విధులకూ వర్తిస్తుందని తప్పక తెలుసుకోవాలి. ఈ అంశానికి సంబంధించిన ప్రశ్నలనూ లేదా సమస్యలను యూనివర్సల్ యొక్క న్యాయ విభాగానికి నిర్దేశించాలి, మరియు ఈ విధానాలలో ఏమైనా ఉల్లంఘణలుంటే న్యాయ విభాగానికి తెలియజేయాలి.